// ఓం శ్రీ గణపతి శ్రీ శారదా శ్రీ గురుభ్యో నమః//

# శరణం శ్రీ దివ్య చరణం

**(తెలుగులో తిరుప్పావై దివ్య పాశుర మాలిక)**




## డోగుపర్తి భవాని రామశేషు

Professor of Civil Engineering, National Institute of Technology (NIT), Warangal- 506004, TS, India, H.No: 1-1-148, Prashantha Nagar, Near NIT, Warangal.
Ph. 0870 2459984, Mobile.No. 98493 86595,
Email: drseshu@nitw.ac.in

# : భక్త జనులకు విన్నపము :

## // ఆండాళ్ మాత దివ్య తిరువడిగళ్ శరణం //

శ్రీ గోదా విరచితమై ద్రావిడ భాష నందు గల తిరుప్పావై నకు మొట్టమొదటి తెలుగు సేత శ్రీ కృష్ణ దేవా రాయలు వారి 'ఆముక్త మాల్యద'. తదుపరి ఎందరో కవి, పండిత, గాయక, విద్వాంసులు వ్యాఖ్యలు అందించారు. వాటిలో అగ్రతాంబూలం: మహా మహోపాధ్యాయ శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్య స్వామి: శ్రీ లక్ష్మణ యతీంద్రుల 'రసధుని' మున్నగునవి ప్రామాణికమైనవి. లాలిత్యమై, మనోహరమై, రసరమ్యమై ప్రకృతి పర్యావరణముతో మమేకమై, భావుకత తో కూడిన, మానసికానుభవమై, హృద్యమైనది ఈ 'చూడి కొడుత్త నాచ్చియార్' యొక్క మేలినోము. ఇదియే శ్రీ రంగనాయకి (గోదా తల్లి)నోచిన 'శ్రీ నోము'. గోదా తల్లి తన ఈ తిరుప్పావై దివ్య పాశుర మాలిక ద్వారా తన బిడ్డలు అయినటువంటి మన అందరిని సకల చరా చర సృష్టి కర్త ఐన శ్రీ జగన్నాధుని కృపను పొందే మార్గాన్ని సుగమం తరం గావించింది. తెలుగు ప్రజలు అట్టి మహిమాన్వితమైన 'తిరుప్పావై' ను అర్థవంతముగాను మరియు సులభముగాను చదువుటకు నుద్దేశించి ఆవిష్కరించిన శ్రీ రంగనాథుని కరుణతో వెలసిన నా ఈ **'శరణం శ్రీ దివ్య చరణం'** రచన పైన మీ అమూల్యమైన సలహాలను, సూచనలను తెలుపగలరు.

---

**రచనకు ఉపకరించిన సాధనాలు:**

1. తిరుప్పావై (వాఙ్మలిక) - శ్రీమాన్ కోరుకొండ భట్టర్, రామానుజ భట్టర్, వరంగల్
2. అర్చన - సర్వ దేవతా పూజా విధానము - సంకలన కర్త: బి. సదాశివ రావు, వరంగల్
3. విష్ణు సహస్ర నామము (నామ రత్న మాలిక) - వ్యాఖ్యానం - స్వామి సుందర చైతన్యానంద, హైదరాబాద్
4. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరు స్వామి వారి ప్రవచనములు (టీ.వీ)
5. సహోద్యోగులతో చేసిన ఆధ్యాత్మిక చర్చలు.

**24-12-2019, 11.32PM** **......డోగుపర్తి భవాని రామశేషు**

---

Written by: Dr.D.Rama Seshu, Professor of Civil Engineering, National Institute of Technology (NIT), Warangal- 506004, TS, India, H.No: 1-1-148, Prashantha Nagar, Near NIT, Warangal. Ph. 0870 2459984, Mobile.No. 98493 86595, Email: drseshu@nitw.ac.in

| | |
|---|---|
| | **శరణం శ్రీ దివ్య చరణం**<br>**(తెలుగులో తిరుప్పావై దివ్య పాశుర మాలిక)** |
| 1. | మార్గ శిర మాసాన పూర్ణోదయానా<br>- సిరిపల్లె వసియించు శ్రీ వనితలారా<br>మంగళంబైన ఈ దివ్య సమయాన<br>- మార్గేషునిన్ చేరరారే మార్గళి వ్రతులై<br>వేలాయుధునకు వేలాయుధుడు<br>- యశోద కృష్ణ బాల సింగము<br>తాప హరధారి మోహన నయన<br>- భాను చంద్ర ముఖ నారాయణ<br>వాంఛిత ఫల దాత శ్రీ శ్రీనివాసుని<br>- కనులారా దర్శింప వేగమె రండి<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 2. | భూరి ఆనందమును పొందు భూమి జనులారా<br>- తలచరే పరమాత్మ పాదాలను<br>పాలకడలి నా పరంధాముని<br>- నోరారగను కీర్తింపగను<br>నేయిపాలను విడనాడి<br>- ఉష స్నానముల నాచ రించుచు<br>కనుల కాటుక విడనాడి<br>- కేశ పుష్పముల నుడియాడకను<br>పెద్దవారిని అనుసరించుచూ<br>- పుణ్య కార్యముల నాచ రించుచు<br>తోటివారలను కించ పరచక<br>- సత్య వాక్యముల సంచరించుచు<br>జ్ఞాన గురువులను సత్కా రించుచు<br>- బ్రహ్మ చారులకు భిక్ష నొందుచు<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 3. | విశ్వాన్ని కొలచిన వామనమూర్తి<br>- నీ నామ కీర్తన ధరణికి శాంతి<br>తొలగును కరువులు - కురియును వానలు<br>-చెరువులు నిండును - మీనములాడును<br>మెండుగ నుండును ధన ధాన్యంబులు<br>- రాజ్యములుండును రణరహితముల<br>రంగమయములు అంతరంగములు<br>- జగతి యుండును ఆనందమయమై<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |

| | |
|---|---|
| 4. | గంభీర స్వభావ - పర్జన్య దేవా<br>- పురుషోత్తముని శ్యామల మూర్తివి<br>చక్ర శంఖముల మెఱయుచు ఉరుముచు<br>-కరుణతో వర్షము కురియగా రావా<br>శార్ఙ్గము వీడిన బాణ వర్షముల<br>- వానలు కురియగ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 5. | మాయా వల్లభ మాధవ దేవా<br>- యమునాతీరే గోకులవాసి<br>యశోదనందన శ్రీ కృష్ణ<br>- విశ్వ ప్రకాశక దామోదరా<br>నిసేవనలో నిగానములో<br>- మెండుగ కలుగును భాగ్యాలు<br>రంగనాథుని నామకీర్తనలు<br>- సంచిత ఆగామి కర్మనాశములు<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 6. | వినయగలేవా విష్ణు కోయిలలు - శంఖనాదములు<br>-లేమ్మా లేమ్మా కొమ్మలార<br>శకట భంజన పూతన సంహారి<br>-క్షీరాబ్ది వాసా ఆనంతశయన<br>యోగులవల్లభ యోగీశ్వరేశ్వర<br>-మనమున ధ్యానింప - తనువులు శాంతింప<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 7. | తెలతెలవారగ కిలకిల రవములు<br>- లేవగరావా మామంచి చెలియా<br>వినయంగా లేవా - దధి మథనవేళల<br>-కంకణ ధ్వనులు<br>సర్వ వ్యాపి తేజము చూడ<br>- కేశవ దర్శన భాగ్యము పొంద<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 8. | తూర్పున నగము తెలతెలబడగ<br>- పశు పక్షాదులు మేతకు జనగా<br>నీ వాకిలను నిలచినవారము<br>- శ్రీ కృష్ణ గుణ గాన కీర్తన తోడ<br>చాణూర మర్దన - కేశవ నాముని<br>- వీక్షింప కనులారా<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |

| | |
|---|---|
| 9. | మణిమాణికల హంసతూలికన<br>- నిదరోయినా ఓ మా చెలియా<br>జ్ఞాన తలుపులను తీయంగా రావా<br>- నిద్రావస్థను విడనాడగాను<br>లేపగ లేవా ఓ అత్తా - చెవిటిలోకమా నీ తనయ<br>-మాధవ మాధవ వైకుంతవాసా<br>- లక్ష్మీరమణుని కీర్తనచేయ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 10. | నోముల నోచి ఫలముల పొంది<br>- నిద్రించినావా ఓ చెలియా<br>మాటనైనను పలుకగరావా<br>- మంగళ కీర్తన సేయఁగ లేవా<br>తులసీమాలల కిరీటధారి - పరనొసగే పురుషోత్తముడు<br>-కుంభ నిద్రను నీ కిచ్చినాడ<br>- అహములు వీడ తెరువగ లేవా తలుపులను<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 11. | గోసంపదలను కలిగినవారు<br>- వైరి సంహారులు గోపాలకులులు<br>గోప వంశనా ఉదయించినావా<br>- వనమయూరమా బంగారుభామ<br>మేఘ శ్యాముని కీర్తన చేయుచు<br>- నీ వాకిలను నిలచిన వారము<br>ఉలకవ పలకవ నితంబినీమణి<br>-అర్థము ఏమాయె నీ గాఢః నిద్రకు<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 12. | గోసంపదలను కలిగిన చెలియా<br>- క్షీర సాగరముల నీ యిల్లు<br>వేచియున్నాము మంచు వాకిటను<br>- రావణ వైరి రామ గానమున<br>విడువంగ లేవా జేష్ఠ నిద్రను<br>- కొలువంగఁ రావా రంగనాథుని<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 13. | అసుర సంహారి రావణ మర్దన<br>- దశరథ నందన - వసుదేవ తనయ<br>హరయే హరాయ కీర్తన చేయ<br>- లేవగ రావా హరిణేక్షనాక్షి<br>శుక్రోదాయన గురుడస్తమాయె<br>- లేవగ రావా - ఓ సుకుమారి<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |

| | |
|---|---|
| 14. | పరిపూర్ణ చెలియా  - మృదు మధుర భాషిణి<br>– కలువలు ఉడిగెను తామరలు వికసించె<br>ఆరాధనలు మునిగిరి జ్ఞానులు<br>- మరచినావో ధరణి నాథుని<br>శంఖంబుజుడు - శ్రీ చక్రధరుడు<br>- ఆజానుబాహుడు - పుండరీకాక్షుని గానము చేయ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 15. | నిదురలోనున్న ఓ లేత చిలుక<br>- వైష్ణవ లక్షణ లక్షిత భామ<br>పూర్ణులైనా సంపూర్ణులారా<br>- ఝిల్లుమనగా పిలువకుడి<br>వేచియున్న బహు భామలరా<br>- అహము విడగా నే నోచ్చినాను<br>వేగమే పోదము కలసి అందరము<br>- శత్రుభఞ్జన కుంజరః మర్దన<br>వేణు నాథుని మెండుగ కొలువ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 16. | ద్వార రక్షక - భవన పాలక<br>- వేగమే తీయవా మణిమయ ద్వారము<br>ద్వారకా నాథుని దర్శన చేయ<br>- వాగ్దానామీడిన వాసవనుజుని<br>కోర వచ్చితిమి పర వాద్యంబును<br>- శ్రీ కృష్ణ పరంధామ గానాభిలాషులం<br>అన్యకోరికా రహితులము<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 17. | నందగోపా ఓ నాయక<br>- అంబర జల ధాన్యా దాతవు నీవు<br>యాదవ సంజాత యశోద మాత<br>- విశ్వాన్ని కొలచిన శ్రీ విశ్వ రూప<br>శ్రీ కృష్ణాగ్రజ - బలరామ భద్రా<br>- లేవగ రారా లోకాలేలగ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 18. | అతిబల సంపన్న ఓ నంద గోపా<br>- నందుని కోడల నీళమాత<br>సుందర కేసి నప్పిన్నాయి<br>- వినయంగా లేదా కోయిల గానాలు |

| | |
|---|---|
| | జంట బంతులను ఒడిసిన తల్లి<br>- కరుణ చూపావా మాపైన<br>కంకణ  ధ్వనుల తలుపులు తెరువగ<br>- కామితార్థుని దర్శన చేయ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 19. | కువలాయా పీడా దంతాధార<br>- మెత్తనిదైనా పంచ తల్పానా<br>పుష్పాలంకృత నీలాదేవి<br>- నీల హృదయ ఓ నీలమేఘ<br>నీళమాత చూపగా లేవా నికరుణా<br>- సమావర్తుని దర్శన చేయ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 20. | శ్రుతిసాగరుడు సుర ఈశ్వరుని<br>- లేపగ లేవా నీళామాత<br>లక్ష్మి సమాన - లక్షణ లక్షిత<br>- జీవ రక్షక మా అమ్మా<br>సస్వరూపుని సన్నిధి చేర<br>- మార్గము చూపావా నందుని కోడల<br><br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 21. | నంద గోపుని గోసంపదలు<br>- ఇలలో వెలసిన క్షీరసాగరము<br>ఆ నంద నందనా గోకుల రమణ<br>- అక్షరాక్షర భూత మహేశ్వర<br>అహములు వీడ నిను చేరితిమి<br>- కావగా రావా శరణదాసులను<br>మరువక తెలుపుము మా స్వామికిని<br>- నిత్యాన పాయని శ్రీ మహా లక్ష్మి<br>మంగళ కరుణకు మంగళ మీయ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 22. | అఖిల భూమీశులు అహముల వీడి<br>- చెంత చేరిరి చరణ దాసులై<br>కరుణాపారా పారణాయ<br>-   అరమోడ్పునైనా చూడుము దేవా<br>క్షయములు కర్మలు నీ వీక్షణతో<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |

| | |
|---|---|
| 23. | నవనారా సింహ శ్రీ పద్మనాభ<br>- సభలో నీవు సింహాస్థితుడవు<br>వినయంగా రావా మా విన్నపాలు<br>- కృతాగముడవు - కృపాకరుడవు<br>భూశయ భూషణ - శోకనాశనా<br>- తొలగించా రాదా మా కర్మ బంధాలు<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 24. | విశ్వంబు శాంతించు నీ పాద స్పర్శతో<br>- వామన రూపా - రావణ మర్దన<br>శకట భంజనా ఓ గిరిధారి<br>- వేలాయుధ ఓ భీమా రూప<br>కరుణా వారా కృపను చూపుమా<br>- పరవాద్యంబును దయచేయగను<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 25. | దేవకి నందన దేవ దేవా<br>- యశోద కృష్ణ యజ్ఞధారి<br>అనాదినిధనా - అక్షరాజిత<br>- చందనంగదా దీప్తమూర్తి<br>నీ చరితమును నిరతము కీర్తింప<br>- ప్రసాదించుమా పరవాద్యంబును<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 26. | ఆశ్రీత రక్షక శ్రీ గురు నాథా<br>- వటపత్రశాయి - పరంధామ<br>పూర్వులు చెప్పిన మార్గళి వ్రతము<br>- ఆచరింపగా కోరి వచ్చితిమి<br>పాంచజన్యమును పోలిన వాద్యము<br>- ప్రసాదించుమా సత్యసమాత్మా<br>లోకబంధుని లోకనాథుని మంగళ కీర్తన చేయగను<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 27. | కళ్యాణ రూప గోవిందా - గోకుల నందన గోవిందా<br>- పొందినారము నీ కృపచేతను<br>అనితర సాధ్య పరవాద్యంబును<br>-కంకణ ధ్వనుల దండకడియములు<br>కర్ణా భరణ - కాలి అందెలు<br>-మేలిములైనా పీతాంబరముల ధారులమై<br>మధురామృతములు – ఆజ్యభక్షణలు<br>-ఆరగించవలె నీ తోడుననే<br>కరుణించి రాదా శ్రీకర దేవా - శ్రీ రంగనాథ<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |

| | |
|---|---|
| 28. | పశుపోషణము చేయువారము<br>- అజ్ఞానులము నియమహీనులము<br>నీ జననముచే  ఖ్యాతి పొందే నీ గొప్పవంశము -<br>-కరుణచూపావా గోవిందా - గోకుల నందన గోవిందా<br>సర్వ ప్రకాశక గోవిందా - గోకుల నందన గోవిందా<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 29. | ఉషోదయానా నీ దరి చేర<br>- నీ సేవనలో కీర్తన చేయ<br>పరవాద్యంబును కోరగ మేము<br>- పొందినాము జన్మ జన్మాలా నీ బంధమును<br>కరుణ నొసగుమా -ఐహిక వాంఛల కడతేరగను<br>-అభయప్రదాత ఓ అంతరంగ<br>రంగనాథ శ్రీ శ్రీనివాస<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| 30. | శంకర బ్రహ్మ సురార్చిత  దేవా<br>- లక్ష్మీనాథా అనంత శయన<br>గోపిక సేవిత - గోపాల కృష్ణ<br>- పరవద్య దాత పరంధామ<br>గోదా విరచిత పాశుర మాలిక<br>- గానము చేయగ కూరును ఫలములు<br>నారాయణుని కరుణామృతమున<br>- పొందేరు జనులు ఆనందమును<br>// మార్గేషునిన్ చేరరే మార్గళి వ్రతులై // |
| | విశ్వకళ్యాణ కాంక్షతో - శ్రీ సాయినాధుని ప్రేరణతో<br>గోదా నాధుని కృపచే వెలసిన - భవాని రాముని భావనమిది<br>ఆది దేవునకు చరణాంకితము – గోదా నాధునికిదియే సాష్టాంగ ప్రణామము<br>ఆండాళ్ తిరువడిగళే శరణం<br>ఇతి సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు |

**……….. భవాని రామశేషు**

**Written by**: Dr.D.Rama Seshu, Professor of Civil Engineering, National Institute of Technology (NIT), Warangal- 506004, TS, India, H.No: 1-1-148, Prashantha Nagar, Near NIT, Warangal.
Ph. 0870 2459984, Mobile.No. 98493 86595
Email: drseshu@nitw.ac.in

## : Meanings in English*:

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విష్ణు | : | The All Pervading (2) | | ప్రసన్నాత్మ | : | Of pure and delightful nature (237) |
| కృష్ణ | : | The Eternal Bliss (57) | | అక్షరాక్షర | : | The imperishable in the perishable world (480, 481) |
| సత్యసమాత్మ | : | The Real and of Equal mindedness (106, 107) | | భూతమహేశ్వర | : | The great lord of beings (489) |
| పుణ్డరీకాక్ష | : | He who dwells in the lotus heart (111) | | గోవిందా | : | The protector of Cows (187), He who recovered the earth from deep sea (539) |
| కృతాకృత | : | Cause and Effect (136) | | నందన | : | The Source of Happiness (527) |
| నారాయణ | : | The Cosmic Cause (245) | | శ్రీకర | : | The Conferrer of Sri (611) |
| శ్రుతిసాగర | : | The Ocean of Vedas (264) | | శోకనాశన | : | The destroyer of Grief (632) |
| సురేశ్వర | : | The God of Gods (286) | | నారసింహ | : | He who has the form of a man lion (21) |
| వాసవానుజ | : | The Younger brother of Indra (322) | | పద్మనాభ | : | Seated in the pericarp of the lotus (346) |
| పురంధర | : | The Destroyer of Cities (335) | | భూషణ | : | Adorning the world (629) |
| భీమ | : | The awe inspiring (357), The Terror ( 948) | | కృతాగమ | : | The author of Holi scriptures (655) |
| మార్గేషుడు | : | The Shower of path to salvation (365) | | చందనంగదా | : | Smeared with the sandal and adorned with armlets (740) |
| దామోదర | : | He who is known through the mind which is purified by means of self control (367) | | సమావర్త | : | The Skilful turner (773) |
| మాధవ | : | The lord of wisdom (167) | | పర్జన్య | : | He who is the rain charged cloud (810) |
| శ్రీనివాస | : | Abiding always with wealthy (607) | | దీప్తమూర్తి | : | The wisdom formed (719) |
| భూశయ | : | Resting on the ground (628) | | కేశవ | : | He who has long hair (648) |

* Note: The number in the bracket is the number of the 'Naamam' in Vishnu sahasra Naama Stothram - విష్ణు సహస్ర నామము (నామ రత్న మాలిక) - వ్యాఖ్యానం - స్వామి సుందర చైతన్యానంద, హైదరాబాద్).